


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,13 ఆగస్టు 2025

8 పేజీలు


## సెప్టెంబర్ నుంచి

# కొత్తగా క్యాన్సర్ సర్వే

- –రాజమండ్రి జిజిహెచ్‌లో పిల్లల కోసం అన్ని ఐసీయూలతో కూడిన రెండు, మూడు అంతస్తులను కలెక్టర్ ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించిన మంత్రి
- –రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** సెప్టెంబర్ నుంచి కొత్తగా క్యాన్సర్ సర్వే నిర్వహించనున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి(జిజిహెచ్) తల్లి,పిల్లల ఆరోగ్య కేంద్రం(మదర్&చైల్డ్ హెల్త్ సెంటర్)లో రెండవ, మూడవ అంతస్తులను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, శాసన పరిషత్ సభ్యులు సోమువీర్రాజు, శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రిసత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ...రొమ్ము క్యాన్సర్,సర్వైకల్ క్యాన్సర్,రొమ్ముక్యాన్సర్ వంటి క్యాన్సర్లను గుర్తించేం దుకు వచ్చేనెలనుంచి కొత్తగాఎన్సిడి3 సర్వే(అసాంక్ర మిక వ్యాధులసర్వే)ను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ క్యాన్సర్ల నివారణకు ప్రముఖ ఆంకాలజిస్ట్ డాక్టర్ నోరి దత్తాత్రేయుడు సలహాలు, సూచనలు అందిస్తు న్నట్లు తెలిపారు. ఆరోగ్య రంగాన్ని పటిష్ట పరచడానికి కూటమి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని, ఆ చర్యలు నేడు సత్ఫలితాలు ఇస్తున్నాయని చెప్పారు. రాజమహేంద్రవరం ఆసుపత్రిలో ఓపి కౌంటర్లను నాలుగు నుంచి 22కు పెంచామని, చక్రాల కుర్చీలను (వీల్‌చైర్స్) ఏర్పాటుచేశామని,మరుగుదొడ్ల నిర్వహణ మెరుగుపరిచామని చెప్పారు. ప్రస్తుతం ప్రారంభించిన రెండు, మూడు అంతస్తులు పిల్లల ఆరోగ్య సంరక్షణకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. స్థిరాస్తులపై పెట్టుబడికై రాష్ట్రాలకు అందించు ప్రత్యేక సహాయం (స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్)(ఎస్ఏఎస్ సిఐ) కింద 11 కోట్ల నిధులతో వీటిని నిర్మించినట్లు చెప్పారు. ఇందులో రెండవ అంతస్తులో పిఐసియు (పీడియాట్రిక్ ఇంటెన్సివ్‌కేర్ యూనిట్), ఎన్ఐసీయూ (నియోనాటల్ ఇంటెన్స్‌కేర్ యూనిట్),స్టెప్‌డౌన్ హెచ్‌డియు విభాగాలు,

- తరువాయి 2లో..

## యువత, మహిళలు

# రాజకీయాల్లోకి రావాలి

- – దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది – ఓటమి గెలుపునకు పునాది
- – పరిశ్రమల రాకతో రాష్ట్రంలోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- – యువతకు ఎల్లప్పుడూ అండగా ఉంటా
- – అంతర్జాతీయ యువజన దినోత్సవంలో సినీ హీరో నారా రోహిత్, మంత్రి సుభాష్





**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** దేశ భవిష్యత్తును నిర్ణయించేది నేటి యువతేనని, మహిళలు, యువత స్వచ్ఛందంగా రాజకీయాల్లోకి రావాలని ప్రముఖ సినీ నటుడు నారా రోహిత్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌లు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రామచంద్ర పురంలోని విజయ్ ఫంక్షన్ హాల్లో 'కోనసీమ యూత్ సమ్మిట్' పేరుతో విద్యార్థుల్లో, యువతలో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు ఏర్పాటుచేసిన కోనసీమ యూత్ సమ్మిట్ సదస్సులో హీరో నారా రోహిత్, మంత్రి సుభాష్ ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. తొలుత ముఖ్య అతిథి నటుడు నారా రోహిత్ మాట్లాడుతూ యువత స్వచ్ఛందంగా రాజకీయాల్లోకి వచ్చి దేశ ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడాలన్నారు. నచ్చిన రంగాన్ని ఎంచుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. నేటి తరం అన్ని రంగంలో పోటీపడుతూ ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారన్నారు. కష్టంతో కాకుండా ఇష్టంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు నారా రోహిత్, మంత్రి సుభాష్ లను పలు ప్రశ్నలు అడిగి సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఇరువురు ఉత్సాహంగా యువతీ యువకులతో సంభాషించడం తో వారి ఆనందానికి

- తరువాయి 2లో..

## బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం

– శాసనసభ్యులు వనమాడి కొండబాబు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి, వారి ఆర్థిక తోడ్పాటుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం నాయి బ్రాహ్మణల సెలూన్ లకు నెలకు 200 యూనిట్ ఉచిత విద్యుత్ సంక్షేమ పథకాన్ని అమలు చేసినందుకు మంగళవారం కూటమి ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలియజేస్తూ జగన్నాధపురం గాటీ సెంటర్ నందు ముఖ్యమంత్రి

- తరువాయి 2లో..

## రైతన్నల సంక్షేమమే

# కూటమి ప్రభుత్వ ధ్యేయం

– రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ శిరీష దేవి







**రంపచోడవరం,మేజర్‌న్యూస్:** రైతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి పేర్కొన్నారు. రంపచోడ వరంలో మంగళవారం భారీట్రాక్టర్‌ర్యాలీ నిర్వహిం చారు. ఈసందర్భంగా రైతులు సంఘీభావం తెలిపారు. రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ శిరీషదేవి అన్నారు. రంపచోడవరం మండలం పోలవరం నుండి స్థానిక అంబేద్కర్ సెంటర్ వరకు అన్నదాత సుఖీభవ ర్యాలీ నిర్వహించారు. తొలుత రంపచోడవరంలో తెదేపా వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసారు. అనంతరం గోగుమిల్లి గ్రామంలోని రైతు పారా వెంకన్న భూమిలో పూజ చేసి వరినాట్లు వేశారు. అనంతరం

- తరువాయి 2లో..



## ప్రజల ఆరోగ్యం మా ధ్యేయం... నగర శుభ్రత మనందరి బాధ్యత

–ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

– 39వ డివిజన్‌లో ఆకస్మిక పర్యటన

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :**ప్రజల ఆరోగ్యం తమ ధ్యేయమని, అలాగే నగర శుభ్రత మనందరి మాధ్యత అని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. మంగళవారం ఉదయం ఆయన 39వ డివిజన్‌లో రాజమండ్రి పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు యాళ్ల ప్రదీప్, జనసేన పార్టీ రాజమండ్రి సిటీ అధ్యక్షులు వైశ్రీను తదితరులతో కలిసి ఆకస్మికంగా పర్యటించారు. సదరు డివిజన్‌లో శానిటేషన్ ఏ విధంగా చేస్తున్నారో పరిశీలించారు. డివిజన్‌లోని మస్తర్ల కార్యాలయానికి వెళ్లి అన్ని రికార్డులను పరిశీలించారు. సదరు డివిజన్‌లో పారిశుధ్య

- తరువాయి 2లో..

# రాజానగరంలో బిపిహెచ్‌యు శంఖుస్థాపన

**– ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్**



**రాజానగరం, మేజర్ న్యూస్ :** ఆర్ & బి శాఖ ద్వారా 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.50 లక్షలతో రాజానగరంలో నిర్మించనున్న నూతన బిపిహెచ్‌యు (బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్) భవనానికి మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం & వైద్య విద్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాజానగరం నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు మాట్లాడుతూ, రూ.50 లక్షలతో నిర్మించనున్న ఈ బిపిహెచ్‌యు భవనాన్ని ఏడాది లోపు పూర్తి చేసి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనుసంధానంగా గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్టు తెలిపారు. కోవిడ్ సమయంలో పరీక్షల నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం బిపిహెచ్‌యు లను ప్రవేశపెట్టిందని, రాష్ట్రంలో మొదటి విడతలో 166, రెండవ విడతలో 162, మూడవ విడతలో 102 బిపిహెచ్‌యు లు మంజూరు చేయబడ్డాయని తెలిపారు. తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 19 బిపిహెచ్‌యులు మంజూరయ్యాయని చెప్పారు. అదనంగా రాష్ట్రంలో 100 పిహెచ్‌సిలను కూడా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.

గత ప్రభుత్వంలో వైద్య రంగంపై నిర్లక్ష్యం వహించారని, కేంద్ర నిధులను దారి మళ్లించారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో సిహెచ్‌వో, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, 14 రకాల డయాగ్నోస్టిక్ పరీక్షలు, ఉచిత మందులు అందించే సదుపాయాలను బలోపేతం చేశామని తెలిపారు. అలాగే 3500 విలేజ్ హెల్త్ & వెల్నెస్ సెంటర్ల నిర్మాణానికి కేంద్ర నిధులు మంజూరయ్యాయని చెప్పారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ, రాజానగరంలో బిపిహెచ్‌యు ఏర్పాటుతో ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందుతాయని, ఈ ప్రాజెక్టు మంజూరు చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**మొదటిపేజి తరువాయి**

రైతులతో ట్రాక్టర్,ద్విచక్రవాహనాలతో ర్యాలీ నిర్వహించారు. తెలుగు యువత అధ్యక్షులు ఎం. విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ ప్రతీరైతు మోహంలో చిరునవ్వు చూడటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. గతప్రభుత్వం రైతులకు అందజేసిన దానికంటే ఎక్కువ మొత్తంలో అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ పథకం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందజేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతీ రైతుకు సంవత్సరానికి రూ.20,000లు అందజేసే క్రమంలో మొదటి విడతగా రైతుల పెట్టుబడికి ప్రోత్సహంగా రూ.7,000లు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకుమళ్లించినట్లు పేర్కొన్నారు. రైతులు పండించిన ప్రతీ పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ముందుకు సాగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆనతి కాలంలోనే ధాన్యం కొనుగోలు చేసి, వెంటనే నగదు వారి ఖాతాలకు వేసిన ఘనత చంద్రబాబు నాయుడు ప్రభుత్వందే అన్నారు. నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయం చేసే రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్నా వ్యవసాయశాఖ ద్వారా నివృత్తి చేసుకోవటానికి ప్రత్యేక వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. అలాగే ఎరువులు కొరత లేకుండా చూస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చిన్నం బాబూరమేష్, సీత%శీ%శెట్టి వెంకటేశ్వరరావు ప్రభుత్వం వ్యవసాయ రంగానికి చేస్తున్న సేవలు, సంక్షేమ పథకాల పై మాట్లాడారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ లోతా లక్ష్మణరావు, రైతు అధికార ప్రతినిధి కనిగిరి రాంబాబు, జిసిసి డైరెక్టర్ గొర్లె సునీత, గంగవరం సొసైటీ అధ్యక్షులు పాము అర్జున్, విఆర్ పురం జడ్పీటీసీ రంగారెడ్డి, తెదేపా సీనియర్ నాయకులు అడబాల బాపిరాజు, పండా బాబీ, బీసి విభాగం రాష్ట్ర నాయకులు సుభానీ, గంగవరం మాజీ ఎంపీపీ ప్రభ, మరిశెట్ల బుజ్జి, బీజేపీ నాయకులు బొమ్మిడి భారతి, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## బ్యాక్ వాటర్ వచ్చేవరకు మీకు కూటమి ప్రభుత్వం రక్షణ కల్పిస్తుంది -బీజేపీ

**కూనవరం, మేజర్ న్యూస్ :** పోలవరం బ్యాక్ వాటర్ వచ్చేవరకు గిరిజనేతర పోలవరం నిర్వాసితుల భూములకు కూటమి ప్రభుత్వం రక్షణ కల్పిస్తుందని ఎవరు భూములు వారు సాగు చేసుకోవచ్చని బిజెపి నాయకులు పాయం వెంకయ్య రైతులకు భరోసా కల్పించారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలో లబ్ధి కోసం సిపిఎం పార్టీ జిమ్మిక్కులు చేస్తూ, సిపిఎం పార్టీ పేరు చెప్తే జనం నమ్మటం లేదని గిరిజన జండాలు పెట్టి నిర్వసిత పేదల భూముల పై వస్తే సాహించేది లేదని హెచ్చరించారు.

# ప్రజల ఆరోగ్యం మా ధ్యేయం...

# నగర శుభ్రత మనందరి బాధ్యత

**మొదటిపేజి తరువాయి**

నిర్వహణ సక్రమంగా చేపట్టాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. డ్రైనేజీల్లో పేరుకుపోతున్న సిల్టును ఎప్పటికప్పుడు తొలగించి మురుగునీరు సక్రమంగా పారేలా చూడాలన్నారు. డివిజన్లో నిత్యం పారిశుద్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, రికార్డులను సక్రమంగా రాయాలంటూ సూచించారు. లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామంటూ శానిటరి ఇన్స్పెక్టర్, సిబ్బందిని హెచ్చరించారు. సిల్టు లేకుండా నిత్యం డ్రైనేజీలను శుభ్రం చేయాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి లోపం కనిపించినా సంబంధిత అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం, నగర పరిశుభ్రతే ధ్యేయంగా పని చేయాలని సూచించారు. స్థానిక టీడీపీ నాయకులు, నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

## అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి మద్దతుగా ట్రాక్టర్ల ర్యాలీ



**కూనవరం, మేజర్ న్యూస్ :** కూన వరం మండలంలో కాచవరం పోచ వరం నర్సింగ పేట గ్రామాలకు చెందిన రైతాంగం లబ్ధిదారుల అకౌంట్లో నగదు జమ చేయటంతో రైతాంగం ఆనందంతో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడేసుల రంజిత్ కుమార్ తోటకూర వెంకటేశ్వరరావు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం

**మొదటిపేజి తరువాయి**

నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి నాయిబ్రాహ్మణల ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల ఆర్థిక తోడ్పాటుకు వారి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, నాయి బ్రాహ్మణుల సెలూన్ షాపులకు 150 యూనిట్ల ఉచిత విద్యుత్తును నేడు కూటమి ప్రభుత్వం 200 యూనిట్లకు ఇచ్చేతు విద్యుత్ అందిస్తున్నదని, ఆదరణ పథకం ద్వారా గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నాయి బ్రాహ్మణులకు పరికరాలను అందించడం జరిగిందని, నేడు కూటమి ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు పెద్దపీట వేస్తూ ప్రతి దేవాలయ కమిటీల్లో ప్రాధాన్యత కల్పించడం జరిగిందని, దేవాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి 20,000 నుండి 25,000 వేల రూపాయలకు జీతం పెంచడం జరిగిందని, గత వైసీపీ ప్రభుత్వం న్యాయ బ్రాహ్మణులను నమ్మించి మోసం చేసిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో దన్వంతరీ బ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సుందరపల్లి వి.వి.యస్. గోపాలకృష్ణ, కాకినాడ నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు వేపాడ శ్రీనివాసరావు, డాక్టర్ కొమ్మను తాతారావు, తెలగ్రాపు ఈశ్వరరావు, ఆగినాడ కృష్ణమోహన్, కొండేటి శ్రీనివాసరావు, గండ్రెడ్డి శ్రీను, ఉత్తరాపల్లి మధు, కనితి సత్తిబాబు, ఆతం వీరభద్రరావు, నేదునూరి ధనరాజు, తాతపూడి శ్రీనివాసరావు, సిగటాపుల రామారావు, పైన శ్రీను, కోట ఉమా అచ్యుత రమణ, వాడపల్లి ముసలయ్య, చిలకలూరి శివ ప్రసాద్, పాలిక నాని, పెదపూడి కుమార్, మేడిశెట్టి చిన్ని, గెద్దం పూర్ణచంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ నుంచి కొత్తగా క్యాన్సర్ సర్వే

**మొదటిపేజి తరువాయి**

25 పడకలు గల రెండు వార్డులు,మూడవ అంతస్తులో నవజాత శిశువుల సంరక్షణకై ఉద్దేశించిన ఎస్ఎన్‌సి1,ఎస్ఎన్‌సి2 (స్పెషల్ న్యూ బోర్న్ కేర్), తల్లుల వార్డు, ఈఎన్‌టి, చర్మవ్యాధుల కేంద్రం ఉన్నట్లు తెలిపారు. పిల్లల వార్డులో 75 పడకలు ఉండగా, తల్లుల వార్డులో 25 పడకలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.కార్పొరేట్ వైద్యశాలకు దీటుగా కోటి రూపాయల వ్యయంతో సెంట్రలైజ్డ్ ఎయిర్ కండిషన్‌తో అన్ని అధునాతన పరికరాలను, నవజాత శిశువుల కోసం అన్ని ఐసీయూలు ఏర్పాటు చేసామని చెప్పారు.కంటి చూపు సమస్యగల చిన్నారులకు రెటినోపతి ద్వారా చికిత్స అందించి, చూపు వచ్చేలా చేసామన్నారు. ఎమ్ ఎమ్ ఆర్ ను 45 నుంచి 5 కు, ఐ ఎమ్ ఆర్ ను 23 నుంచి 2 కు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. ఆసుపత్రులతో పాటు వైద్య కళాశాలల అభివృద్ధికి కూడా కృషి చేస్తున్నామని, పాడేరు, పిడుగురాళ్ల, మచిలీపట్నం వైద్య కళాశాలలకు 352 కోట్లు విడుదల చేశామని చెప్పారు.పీహెచ్సీలు, సిహెచ్సి లను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో సూపర్ స్పెషాలిటీ విభాగాలలో 59శాతంఖాళీలు ఉన్నాయని, ఆయా విభాగాలలో డాక్టర్ల కొరత ఉందని, దీనిని అధిగమించడానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. బ్లాకుల ప్రారంభోత్సవంలో మంత్రి ప్రతి గదిని తిరిగి పరిశీలించారు. రోగులు, వైద్యులతో మాట్లాడి వారి ఇబ్బందులు, అవసరాలు తెలుసుకున్నారు. పై కప్పులో పగుళ్లు గుర్తించి, వీటిని సరి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ రెండు బ్లాకులు పూర్తవుతాయా లేదా అనే సందేహం ఉండేదని అయితే ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్ని విధాలుగా సహాయమందించా రని, ఆయన సహకారం వల్లే ఈరోజు ఈ కొత్త బ్లాకులను ప్రారంభిం చుకోగలి గామని చెప్పారు. అధికారంలోకి వచ్చేనాటికి అవుట్ పేషెం ట్ల సంఖ్య ఎనిమిది వందలు ఉండగా, ఈరోజు అది 1800 లకు చేరిందని చెప్పారు. సిఎస్ ఆర్ నిధులతో 80 లక్షల రూపాయలు విలువైన అధునాతన వైద్య పరికరాలను (హై ఎండ్ మెడికల్ ఎక్విప్మెంట్) ఏర్పాటు చేశానని చెప్పారు.రాజమండ్రి జిజిహెచ్‌ను ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, వైద్య విద్య సంచాలకులు డాక్టర్ వెంకటేష్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి రాజశేఖర్ కెనడి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి సౌభాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# యువత, మహిళలు రాజకీయాల్లోకి రావాలి

**మొదటిపేజి తరువాయి**

అవధులు లేవు. యువత సంక్షేమాన్ని కోరుతూ, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలుగు తీసేందుకు పెద్ద ఎత్తున అంతర్జాతీయ యువజన దినోత్సవంను ఘనంగా నిర్వహించిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, మంత్రి సుభాష్ కు నారా రోహిత్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో యువతకు సరైన ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనతి కాలంలోనే 109 పరిశ్రమలు రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయన్నారు. సుమారు పది లక్షల కోట్లు పెట్టుబడులు రావడం ద్వారా ఎనిమిది లక్షల ఉద్యోగ, ఉపాధి కల్పనకు కృషి జరుగుతుందన్నారు. పెద్ద ఎత్తున రాష్ట్రానికి పరిశ్రమలు రావడం ద్వారా చదువుకున్న వారు ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిపోకుండా ఇక్కడే ఉద్యోగాలు పొందవచ్చునన్నారు. జీవితంలో యువత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాకారానికి కృషి చేయాలన్నారు. చాలామంది ప్రముఖుల జీవితాలు ఓటమి నుంచే మొదలయ్యాయని, వారిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తమ రాజకీయ జీవితాలు కూడా మొదట ఓటమితోనే ప్రారంభమయ్యాయని ఈ సందర్భంగా ఉదహరించి యువతలో స్ఫూర్తి నింపారు. పడి లేచిన కెరటంలా.. ఉవ్వెత్తున యువత ముందుకు సాగాలన్నారు. కూటమి ప్రభుత్వం నూతన పరిశ్రమల స్థాపనకు, నిరుద్యోగ నిర్మూలనకు విశేషంగా కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో భారీ పరిశ్రమలన్నీ ఇతర రాష్ట్రాలకు తరలిపోయని, తద్వారా ఆర్థికంగా నష్టపోయామన్నారు. ఆ పరిస్థితులను అధిగమించి సుపరిపాలన దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వ పరంగానే కాకుండా సామాజిక సేవా దృక్పథంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా 43 జాబ్ మేళా నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించామన్నారు. మహిళలకు ఉపాధి నిచ్చే పలు శిక్షణలు ఇచ్చి వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామన్నారు. నిరుద్యోగ నిర్మూలన నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారిలో స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్అక్కల రిశ్వంతరాయ్, మోడ్రన్ డిగ్రీ కాలేజ్ చైర్మన్ జి.వి.రావు, దొంగ శ్రీను, సుమారు 5 వేల మందికి పైగా పాల్గొన్నారు.

# 'ఆదిత్య'లో ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవం









**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా పడాల చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ పడాల సూర్యప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేశారని కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు.

ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి యువత కోసం చేపట్టిన ప్రపంచ కార్యచరణ కార్యక్రమంపట్ల యువతకు అవగాహన కలిగించేందుకు అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని ప్రకటించిందని తెలిపారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి యువత సారధ్యం అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాంలో ముఖ్య అతిథిగా పడాల ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ పడాల సూర్యప్రసాద్ అలాగే కె.యస్.వి.కాశీ విశ్వేశ్వరావు, సెట్రాజ్, సి.ఇ.ఒ పాల్గొన్నారని తెలిపారు. ముఖ్య అతిథిగా పడాల సూర్యప్రసాద్ మాట్లాడుతూ జ్ఞానం మరియు నైపుణ్యం వేర్వేరు అని, లక్ష్యసాధనకు చదువుతోపాటు వివిధ రంగాలలో నైపుణాన్ని అలవరచుకోవాలని వివరించారు. అలాగే చిన్న కథల రూపంలో జీవిత అనుభవాలను సందేశాలను విద్యార్థినులకు ఆసక్తికరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని ఆసక్తికర సమాధానాలను చెప్పిన విద్యార్థినులకు ప్రముఖ పుస్తకాలను బహుమతులుగా అందించారు. అలాగే ఈ కార్యక్రమానికి విద్యార్థినులను ప్రోత్సహించిన కళాశాల ఎన్.ఎస్.ఎస్.ప్రొగ్రాం ఆఫీసర్ పి.సురేఖదేవి, ఫిజికల్ డైరెక్టర్ యన్.సత్యవతి, కాకినాడ సెట్రాజ్ సూపరింటెండెంట్ యస్.యస్.ఆర్.జగన్నాధరావు, ఫీల్డ్ ఆఫిసర్ గౌతమ్ మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# పి4 ద్వారా బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దాలి





**– ఐటీడీఏ పిఓ కట్టా సింహాచలం**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా పి4 ద్వారా బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దడానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. మంగళవారం రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్ (వైటిసి) సమావేశం హాలులో అన్ని మండలాల ఎంపీడీవోలు, అన్ని పంచాయతీలు సచివాలయాల సిబ్బందితో పి4 బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దే కార్యక్రమంపై రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభమ్ నొఖ్వాల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో చాలామంది నిరుపేదలు ఉన్నారని, వారిని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పి4 బంగారు కుటుంబాలు ప్రోగ్రామ్‌ను అందరూ కలిసికట్టుగా ముందుకు తీసుకు వెళ్లే బాధ్యత మనందరిపై ఉందన్నారు. పి4 బంగారు కుటుంబాలు ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందని కుటుంబాలను గుర్తించి మీకు నచ్చిన కుటుంబాలను ఎంపిక చేసుకొని వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించే విధంగా అందరూ కృషి చేయాలన్నారు. వెనుకబడిన కుటుంబాలలో చదువులో, వైద్యంలో, ఆర్థిక అభివృద్ధిలో, గృహాలు లేనివారిని గుర్తించి మనతో పాటు ఇతరులను దత్తత తీసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు టి.శ్రీనివాస్, విశ్వనాథ్, యం.బాపన్న దొర, కె.రాజీ, లక్ష్మణ్, యాదగిరి ఈశ్వరరావు, అన్ని పంచాయతీలు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన రాఘవేంద్ర స్వామి ఆరాధనలు



కాకినాడ, మేజర్ న్యూస్ : శ్రీ పేజావర మఠ విశ్వప్రసన్నతీర్థ స్వామీజీ ఆశీస్సులతో విశాఖపట్నం మధ్వ సంఘం ఆధ్వర్యంలో మఠాధికారి పవనాచార్ స్వీయ పర్యవేక్షణలో శ్రీ రాఘవేంద్రస్వామి 354వ ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడింది. ప్రధాన అర్చకులు ప్రసాద్ నేతృత్వంలో శ్రీ రాఘవేంద్ర స్వామి మృత్తిక బృందావనానికి విశేష పూజలు నిర్వహించారు. పంచామృత అభిషేకము, పుష్పాలంకరణ వైభవపేతంగా నిర్వహించారు. గత మూడురోజులుగా ఆరాధన కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించబడింది. మంగళవారంతో ఆరాధన ఉత్సవాలు కన్నుల పండుగ ముగిసింది. మూడు రోజులపాటు పండితులచే ప్రవచన కార్యక్రమం జరిపించారు. శ్రీ రాఘవేంద్ర స్వామి ప్రహల్లాద స్వామి లకు కనకా అభిషేక పూజా కార్యక్రమాన్ని భక్తులచే భీమాచార్ నిర్వహించారు. శ్రీ రాఘవేంద్ర స్వామి విరచిత పరిమళ గ్రంథ పారాయణ కార్యక్రమాన్ని మఠాధికారి పవమానాచార్ నిర్వహించారు. మధ్వ సంఘ అధ్యక్షులు కోటి నరసింగరావు తొలుత పండితులకు స్వాగతం పలికారు అనంతరం అలంకార బ్రాహ్మణ సత్కార సేవా కార్యక్రమాన్ని అధ్యక్షులు నరసింగరావు కార్యదర్శి చిలుకూరి ముఖ్య ప్రాణరావు, ఉపాధ్యక్షులు లక్ష్మణరావు, సంయుక్త కార్యదర్శులు డి.ఎల్.ఎన్.రావు, ఎమ్.సీతారామారావు, సభ్యులు సిహెచ్.భాస్కరరావు, మఠాధికారి పవనాచార్‌లు పండితులకు వివిధ రకాల ఫలాలను అందజేసి ఆశీర్వాద కార్యక్రమాన్ని నిర్వహించారు. భువనేశ్వరానికి చెందిన జ్యోతి బట్ సంగీత కార్యక్రమం, ఆకొండ వెంకటరావు బృందం మరియు పరిమళ భజన మండలి సంయుక్త ఆధ్వర్యంలో భజన కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. పల్లకి ఉత్సవం, రథోత్సవం, రంగపూజ, అష్టావధానం, చుండూరి పరమేశ్వర సర్ శర్మ చేసంగీత కార్యక్రమం, ఉయ్యాల సేవ, మంగళ శాసనం, ప్రసాద వితరణ జరిగింది. మధ్య ఆరాధన సందర్భంగా సుమారు 3000 మందికి అన్న సంతర్పణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో భీమసేన ఆచార్, ఆనందతీర్థ ఆచార్, డాక్టర్ పరుశురామ్, తుంగమణి తదితరులు పాల్గొన్నారు.

## బివిసి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జాతీయ లైబ్రరీ దినోత్సవం



**అల్లవరం,మేజర్‌న్యూస్:** బివిసి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం గ్రంథాలయ పితామహుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎస్.ఆర్.రంగనాథన్ జన్మదినాన్ని జాతీయ లైబ్రేరియన్ దినోత్సవంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డి.మహేశ్వర్ మాట్లాడుతూ రంగనాథన్ గ్రంథాలయాలు నిర్వహణకు సంబంధించిన మౌలిక సూత్రాలను జాతికి అందించారని, లైబ్రేరియన్ స్థాయి నుంచి ఇండియన్ లైబ్రరీ అసోసియేషన్ ప్రెసిడెంట్ స్థాయికి ఎదగడమే కాక ఇంటర్నేషనల్ ఇన్ఫర్మేషన్ అండ్ డాక్యుమెంటేషన్ మెంబర్ గాను లండన్ అసోసియేషన్ ఆఫ్ గ్రేట్ బ్రిటన్‌లో శాశ్వత సభ్యత్వం పొందారని సభ్యులకు తెలిపారు. అనంతరం రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ సిబ్బంది, కళాశాల వివిధ శాఖాధిపతులు అధ్యాపకులు, ఆధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీవిద్యార్థులు ఈ సభలో పాల్గొన్నారు.

## వాడపల్లి క్షేత్రంలో ఆధునీకరణ పనులు వేగవంతం

**– డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి దివ్యక్షేత్రంలో శ్రీ భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ సన్నిధానంలో తూర్పు, ఉత్తర, దక్షిణ ద్వారాలు, ఆల్వార్ సన్నిధి నవీకరణలో భాగంగా మంగళవారం శ్రీ భగవద్రామానుజులు, పరివార ఆళ్వార్ల కళాప్రకర్షణ, మహా శాంతిహోమ కార్యక్రమాలు నిర్వహించినట్లు అలాగే ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యాల కల్పనకు మరెన్నో పనులు చేస్తున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు.

## నాటుసారాయి రహిత గ్రామంగా సూర్యారావుపేట గ్రామం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్, కాకినాడ నార్త్ పరిధిలో కాకినాడ రూరల్ మండలం, సూర్యారావుపేట గ్రామంలో మంగళవారం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ బి.ఎన్.ఎస్.వరహాలు, హెడ్ కానిస్టేబుల్ కె.కనకారావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్.వి.ఎల్.దేవి, విఆర్‌వోలు సిహెచ్.చిన్న, పి.రమేష్, దాసరి సరస్వతి, మల్లె మురళీ, గ్రామ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలతో కలిసి గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన "నవోదయం 2.0" పథకంపై విస్తృతంగా ప్రచారం నిర్వహించి, ఆ గ్రామంలో ప్రజలు నాటుసారాయి జోలికి వెళ్లకుండా ఇతర జీవన ఉపాధి కలిపి స్తున్నాము అనియు అన్ని ప్రభుత్వ శాఖలు సహకారంతో నాటుసా రాయిని నిర్మూలించినామని, అందుచే సూర్యారావుపేట గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ది : 12.08.2025వ తేదీన సూర్యారావుపేట గ్రామాన్ని "సారారహిత గ్రామం"గా ప్రకటిస్తున్నట్లు సిఐ కె.రామ్మోహన్‌రావు తెలియచేశారు.

# ఏజెన్సీ గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

**– ఐటీడీఏ పిఓ కట్టా సింహాచలం**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో అన్ని పంచాయతీలు పరిధిలోని గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం అన్నారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయం సమావేశం హాల్లో అన్ని పంచాయతీ సర్పంచులు, సచివాలయాల కార్యదర్శులతో గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, డివిజనల్ డెవలప్ మెంట్ అధికారి కె.కోటేశ్వరరావు మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలకు సంబంధించి సమస్యలపై వివరాలు ఒక ప్రొఫార్మాలో దరఖాస్తు సమర్పించాలని, వాటిని పరిశీలించి సాధ్యమైనంతవరకు అమలు చేయుటకు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆసుపత్రిలో డెలివరీ అయిన పిల్లలకు ముందుగా పేర్లు పెట్టిన యెడల 21 రోజులలో ఇంటి వద్దకే బర్త్ సర్టిఫికెట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. మారుమూల గ్రామాలలోని గిరిజనులు, గిరిజన బాలబాలికలు ఆధార్ కార్డు ఎన్రోల్మెంట్ చేసుకునే విధంగా ప్రత్యేక ఆధార్ కార్డు సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మారుమూల గ్రామాల రోడ్లకు ఫారెస్ట్ క్లియరెన్స్ మంజూరు చేయించాలని, అదేవిదంగా మారుమూల గ్రామాలకు లింకు రోడ్లు, మెటల్ రోడ్లు, త్రాగునీటి సౌకర్యం, వివిధ గ్రామాలలో అంగన్వాడీ సెంటర్లకు పక్కా భవనాలు, ప్రాథమిక పాఠశాలలకు పక్కా భవనాలు, వివిధ గ్రామాలలో కరెంట్ స్తంభాలు, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని సర్పంచులు ప్రాజెక్ట్ అధికారి దృష్టికి తీసుకురావడం జరిగింది. దీనిపై ప్రాజెక్ట్ అధికారి స్పందించి సర్పంచులు తెలియపరిచిన సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు పంచాయతీ ద్వారా ప్రజలకు త్రాగునీరు పూర్తిస్థాయిలో సరఫరా చేయాలన్నారు. ఏజెన్సీలో ప్రతి ప్రభుత్వ పాఠశాలకు ఉపాధ్యాయులు సకాలంలో వస్తున్నది, లేనిది, అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రులకు వైద్యాధికారులు, సిబ్బంది సకాలంలో వస్తున్నది, లేనిది సర్పంచులను ప్రాజెక్ట్ అధికారి అడిగి తెలుసుకున్నారు. అన్ని పంచాయతీలు పరిధిలోని గ్రామాలలో మలేరియా ప్రబలకుండా ఫాగింగ్ చేయించాలని, అదేవిధంగా మలేరియా స్ప్రేయింగ్ చేయించాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని, అదేవిధంగా దోమలు ప్రబలకుండా మురుగు గుంటలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఏజెన్సీలో ప్రతినెల ఒకటో తేదీన లబ్ధిదారులకు సామాజిక పింఛన్లు ఇండ్ల వద్దకు వెళ్లి అందించాలన్నారు. తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం నిత్యావసర సరుకులు సకాలంలో అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పి ఫోర్ ప్రోగ్రాం ద్వారా బాగా వెనుకబడిన కుటుంబాలను దత్తత తీసుకొని, వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఈ సమావేశంలో డిఎల్‌పిఓ నరసింహారావు, సర్పంచులు, పీఎంయు అధికారిణి చంద్రకళ, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పీరమల్ ఫైనాన్స్ యొక్క సమీక్ష... ఇప్పుడు తెలుగులో

**– ప్రముఖ ఓటీటీలు జియో హాట్‌స్టార్, సన్ ఎన్ఎక్స్‌టిలలో ప్రసారం**




**రాజమండ్రి, మేజర్ న్యూస్ :** పీరమల్ ఫైనాన్స్ యొక్క 'సమీక్ష' ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్న వినియోగదారుల నిజ జీవిత కథలను సమర్పిస్తూ, ఆర్థిక చేరికను ప్రోత్సహించడంలో మరియు దేశవ్యాప్తంగా వ్యక్తులు, చిన్న వ్యాపారాలను శక్తివంతం చేయడంలో కంపెనీ యొక్క అచంచల నిబద్ధతను హైలైట్ చేస్తుంది. ఆర్థిక అవగాహనను మరింత చేరువ చేసేందుకు ఈ చొరవ పీరమల్ ఫైనాన్స్ లక్ష్యాన్ని బలోపేతం చేస్తోంది. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో 'సమీక్ష' ప్రారంభించటం ద్వారా, సంస్థ ఆంధ్రప్రదేశ్‌తో సహా దేశవ్యాప్తంగా విస్తృత ప్రేక్షకులకు ఈ కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకురావడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది, వీక్షకులకు సౌలభ్యం మరియు సౌకర్యాన్ని అందించాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతోంది.

'హమ్ కాగజ్ సే జ్యాదా నీయత్ దేఖతే హై' అనే నమ్మకంతో రూపొందించిన సమీక్ష, సరైన మార్గదర్శకత్వం మరియు పట్టుదలతో తమ జీవితాలను మార్చుకున్న సాధారణ వ్యక్తుల స్ఫూర్తిదాయక ఆర్థిక ప్రయాణాలను హైలైట్ చేస్తుంది. %ఱు% ప్లాట్‌ఫామ్‌లలో ప్రారంభించడంతో, పీరమల్ ఫైనాన్స్ మరింత విస్తృతమైన ప్రేక్షకులను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది, ముఖ్యంగా సంస్థ తన బలమైన కనెక్షన్లను నిర్మించుకున్న ఆంధ్రప్రదేశ్‌లో.

బ్రహ్మాజీ నిర్వహించిన హృదయపూర్వక మరియు స్ఫూర్తిదాయకమైన ఇంటర్వ్యూలో, కాసోజు చారి జీవిత ప్రయాణం కేంద్రబిందువుగా నిలిచింది. తన సొంత ఇంటి కలను నెరవేర్చుకునేందుకు ఆయన చూపిన దృఢ సంకల్పం, నైపుణ్యం మరియు అభిరుచిని బ్రహ్మాజీ చక్కగా ప్రస్తావించారు. ఆ లోతైన సంభాషణలో, కాసోజు చారి తన కలల ఇంటిని సాకారం చేసుకునే దిశగా చేసిన శ్రమ, ఎదుర్కొన్న సవాళ్ళు, పొందిన విజయాన్ని భావోద్వేగపూరితంగా పంచుకున్నారు. సమీక్ష యూట్యూబ్, జియోహాట్‌స్టార్ మరియు సన్ ఎన్ఎక్స్‌టి ప్లాట్‌ఫామ్‌లలో ప్రత్యక్ష ప్రసారం చేయబడటం ద్వారా, విస్తృత ప్రేక్షకులతో కనెక్ట్ అవుతుంది అలాగే ఆర్థిక చేరిక సందేశాన్ని విస్తరిస్తుంది.

ఈ సందర్భంగా జగదీప్ మల్లారెడ్డి, చీఫ్ బిజినెస్ ఆఫీసర్, పీరమల్ ఫైనాన్స్ మాట్లాడుతూ, ఇలా అన్నారు, "మిస్టర్ చారి వంటి కథలు అభివృద్ధి చెందుతున్న భారతదేశం యొక్క ఆకాంక్షలను ప్రతిబింబిస్తాయి. చిన్న పట్టణాల నుండి వచ్చిన, నైపుణ్యంతో ఎదిగిన స్వీయ-నిర్మిత వ్యక్తులు తమ పురోగతి పట్ల గర్వపడతారు. సమీక్ష వంటి కార్యక్రమాలు ఈ ప్రేరణాత్మక ప్రయాణాలను హైలైట్ చేయడమే కాదు, ఇంటి యాజమాన్యం వంటి ఆర్థిక లక్ష్యాలు వ్యక్తిగత విజయ చిహ్నాలుగా ఎలా మారుతాయో కూడా చూపిస్తాయి."

4.2 మిలియన్లకు పైగా కస్టమర్లకు సేవలు అందిస్తూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న జాతీయ ఎన్‌బిఎఫ్‌సి లలో ఒకటిగా, 1,000కు పైగా ప్రదేశాల్లో బలమైన ఉనికితో, పీరమల్ ఫైనాన్స్ ఆంధ్రప్రదేశ్ వంటి మార్కెట్లలో అపారమైన అవకాశాలను చూస్తోంది. 'సమీక్ష' కేవలం కథ చెప్పే మాధ్యమం మాత్రమే కాదు, ఇది నమ్మకాన్ని పెంపొందించడానికి, స్థానిక ఆకాంక్షలను లోతుగా అర్థం చేసుకోవడానికి, మరియు అభివృద్ధి చెందుతున్న భారతదేశం యొక్క అసలైన అవసరాలకు సమీపంగా ఉండటానికి శక్తివంతమైన మార్గాన్ని సూచిస్తుంది.అరవింద్ అయ్యర్, మార్కెటింగ్ హెడ్, పీరమల్ ఫైనాన్స్ ఇలా అన్నారు, "సమీక్ష కేవలం ఓ సిరీస్ మాత్రమే కాదు, ఇది మా కస్టమర్లను కాగితపు పనులకు మించి అర్థం చేసుకోవాలనే మా లోతైన నిబద్ధతకు ప్రతిబింబం. ఇది వారి నిజమైన ఉద్దేశాలు, ఆశయాలను గుర్తించడంపైనే కాకుండా, సంఖ్యల వెనుక ఉన్న మానవత్వాన్ని చూడడంపైనా ఉంది. ఇవి అనుకూల పరిస్థితులు లేనప్పటికీ, ఆర్థిక సాధికారత వైపు ఆ మొదటి అడుగు వేసి తమ కలలను నిజం చేసుకునే వ్యక్తుల అసలైన కథలు."

## వాడపల్లిలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

**– స్వాతంత్ర్య సమరయోధుల స్థూపానికి నివాళులు**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా హర్ ఘర్ తిరంగా వారోత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్ జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ సూచనలతో వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయం వద్ద ఉన్న స్వాతంత్ర సమరయోధుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. బిజెపి మండల అధ్యక్షుడు యు.వెంకటేశ్వరరావు స్వాతంత్ర్య సమరయోధుల స్థూపం వద్ద శుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పూలమాలతో అలంకరించి, మౌన ప్రార్ధనతో వందనాలు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1931 ఏకాదశి రోజున స్వామివారి కల్యాణోత్సవంలో రథోత్సవాన్ని స్వాతంత్ర్య స్ఫూర్తితో ప్రారంభించారని, రథంపై మహాత్మా గాంధీ చిత్రం, జాతీయ పతాకం ఉంచినందుకు బ్రిటిష్ సిపాయిలు ఆపడానికి యత్నించారని తెలిపారు. అయితే గ్రామస్తులు, భక్తులు వెనకడుగు వేయకుండా ప్రతిఘటించడంతో కాల్పులు జరిగి పలువురు అమరులయ్యారని, వారిని తరతరాలూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శిష్టా కుటుంబరావు, పడాల నాగేశ్వరరావు, అల్లు భాస్కరరావు, కాలాబత్తుల చిన్నారి, గూడవల్లి రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి తాడాల సుబ్రహ్మణ్యం, కామేశ్వర శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమం కోసం పనిచేసే పార్టీ టీడీపీ

- అన్నదాత సుఖీభవ పథకం రైతులకు వరం
- హర్షంతో నెల్లిపాకలో రైతుల ట్రాక్టర్ల ర్యాలీ
- అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీనివాస్
- ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు
- ఎటపాక సొసైటీ అధ్యక్షులు మాచినేని రాజేష్



**ఎటపాక, మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమం కోసం పనిచేసే పార్టీ టీడీపీ అని, మన జెండాలోనే నాగలి గుర్తు ఉందని, అన్నదాత బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీనివాస్, ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు మాచినేని రాజేష్ పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ పథకం ద్వారా రైతుల ఖాతాల్లోకి నిధులు విడుదలైన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి భాస్కర్ సూచన మేరకు నెల్లిపాక గ్రామంలో మంగళవారం రైతులు భారీగా ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలలో భాగమైన అత్యంత కీలకమైన అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి రైతు కళ్లలో ఆనందం నింపడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయన్నారు. ఎన్ని కష్టాలున్నా ప్రజా శ్రేయస్సు కోసం ప్రభుత్వం సంక్షేమం అమలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. మన ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను జనంలోకి తీసుకెళ్లి అర్థమయ్యేలా వివరించాల్సింది పార్టీ యంత్రాంగమే అని వారు తెలిపారు. నిత్యం పార్టీ క్యాడర్ ప్రజలలో, ప్రజలతో కలిసి ఉండాలని, వారి కోసమే పనిచేయాలని, మరింత మంది మన కూటమి పాలనను మెచ్చాలన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు చంద్రన్న సారథ్యంలో అమలవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతిరావు, కిలారి వెంకటేశ్వరరావు, పుట్టి రమేష్, బొల్లా పుల్లయ్య, ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, పెనుబల్లి సాయిబాబు, వల్లభనేని చందు, నలజాల శ్రీకాంత్, బాచినేని మల్లేశ్వరరావు, దొండమూడి రాంబాబు, పూరేటి వెంకటేశ్వర్లు, గుత్తా వెంకన్న, కనితి మధు, యూత్ నాయకులు పాటి సంపత్, ఐటీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్, నెల్లిపాక యూనిట్ ఇంచార్జ్ ఏలూరి వెంకన్న, పసుపులేటి రాంబాబు, అనుగోజు మురళి, పాలడుగు నవీన్, కన్నా తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కులు, సమస్యలపై ఉద్యమించాలి






**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ప్రపంచ ఆదివాసి దినోత్సవం అంటే పండుగ లాగో, ఉత్సవం లాగో చేసుకోవడం కాదని, ఈ సందర్భంగా ఆదివాసీ సమాజం మొత్తం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని కొండమొదలు సర్పంచ్ వేట్ల విజయ తదితరులు పిలుపునిచ్చారు. తమ హక్కులు కోసం నిలబడటం, ప్రతిన పూనడమే ఆదివాసీ దినోత్సవం ముఖ్య సందేశమన్నారు. ఏజెన్సీ గిరిజన సంఘం పిలుపు మేరకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రపంచ ఆదివాసీ హక్కుల దినంగా పాటించాలని పిలిపునిచ్చారు. ఈ సందర్భంగా గిరిజన సమస్యలపై సదస్సు దేవీపట్నం మండలం మంటూరు ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఏజెన్సీ గిరిజన సంఘం, రైతు కూలీ సంఘం ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ సదస్సుకు చదల పోశారావు రెడ్డి అధ్యక్షత వహించారు.

ఏజెన్సీ గిరిజన సంఘం అధ్యక్షులు, కొండమొదలు సర్పంచ్ వేట్ల విజయ, రైతుకూలీ సంఘం (ఆం,ప్ర) ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సహాయ కార్యదర్శి వంజం జోగారావు, ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు వేట్ల సత్యనారాయణ, ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తాతి బుల్లబ్బాయి, పి. వెంకటకృష్ణ, ఎం.పెంటారావు, ఎం చంద్రరావు సదస్సులో మాట్లాడుతూ ఈరోజు ఒకపక్క పోలవరం ప్రాజెక్టు ముంపు పేరుతో లక్షలాదిమంది గిరిజనులను జల సమాధి చేస్తున్నారని, సరైన పునరావాసం కల్పించకుండా అరకొర వసతులతో అతి కొద్దిమందిని కాలనీలకు పంపుతున్నారన్నారు. 20వేల మందికి పునరావాసం కల్పించాల్సి ఉండగా కేవలం 12 వేల కుటుంబాలకు మాత్రమే కాలనీలు కట్టి, అక్కడ సరైన మౌలిక వసతులు లేకుండా పునరావాస కాలనీలకు తరలించారని, ఒకరికి ఇంటి నష్టపరిహారం వస్తే మరొకరికి ఆర్ అండ్ ఆర్ రాలేదని, కటాఫ్ తేదీ పేరుతో వందలాది మంది యువతీ యువకులను ఆర్ అండ్ ఆర్ కి అనర్హులుగా ప్రకటించి నష్ట పరిహారం రాకుండా చేశారని ఆరోపణలు చేసారు. అనేక మందికి ఇప్పటి వరకు రావాల్సిన అన్ని రకాల నష్టపరిహారాలు రాక, భూములు ఇవ్వక అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పునరావాస కాలనీల్లో మంచినీరు, మరుగు దొడ్లు, కరెంట్ తదితర మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని, ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినా వారిమీద వీరు, వీరి మీద వారు మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించడం లేదన్నారు.

మరో పక్క గిరిజన పోరాటాలు, తిరుగుబాట్లు ఫలితంగా వచ్చిన అటవీ సంరక్షణ చట్టాలను, అటవీ హక్కుల చట్టాలను, 1/70, పీసా చట్టాలను అమలు చేయకుండా, వీటిని సవరించి అటవీ సంపదను, ఖనిజ సంపదను విదేశీ, స్వదేశీ కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని విమర్శించారు. అందుకోసమే ఆదివాసీలను అడవులు నుండి గెంటి వేయడానికి పెద్ద ఎత్తున కుట్రలు చేస్తున్నారని, జీఓ-3 రద్దు చేసి, చదువుకున్న ఆదివాసీ యువతీ యువకులకు అన్యాయం చేస్తున్నారని, ప్రాజెక్టులు, నేషనల్ పార్కు, గనుల తవ్వకాలు పేరుతో గిరిజనులను నిర్వాసితులను చేస్తున్నారని, వీటికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపిచ్చారు. పునరావాస సమస్యలు పరిష్కారం అవ్వాలంటే పార్టీలకు అతీతంగా నిర్వాసితులంతా ఐక్యంగా పోరాడాలని ఆదివాసీ దినం సందర్భంగా గట్టి నిర్ణయం తీసుకోవాలన్నారు.

## నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్-2025కు మద్దతు తెలిపిన ఎంపీ సానా సతీష్ బాబు

**- పిఎం-ఎబిహెచ్ఐఎం పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు రూ.1,271.8 కోట్లు**

**- ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నకు కేంద్ర సమాధానం**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాజ్యసభలో నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్-2025పై మాట్లాడిన ఎంపీ సానా సతీష్ బాబు, ఈ బిల్లుకు తమ పార్టీ తెలుగుదేశం పార్టీ తరఫున, మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తరఫున మద్దతు ప్రకటించారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రం 2024-29 క్రీడా విధానాన్ని రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఎంపీ సానా సతీష్ బాబు మాట్లాడుతూ, తాను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా పనిచేసిన అనుభవం ఉన్న క్రీడాకారుడిగా, నిజమైన ఛాంపియన్లు గ్రామీణ స్థాయిలో తయారవుతారని, ఈ బిల్లు గ్రామాల నుంచి ప్రతిభను వెలికి తీసి, న్యాయమైన పాలనతో, క్రీడాకారుల శ్రేయస్సుతో కూడిన పూర్తి వ్యవస్థను నిర్మించడంలో పెద్ద అడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ బిల్లులో తొలిసారిగా సేఫ్ స్పోర్ట్స్ రూల్స్, వేగవంతమైన గ్రీవెన్స్ సిస్టమ్స్, న్యాయమైన సెలక్షన్ విధానం వంటి క్రీడాకారుల రక్షణ చర్యలు కేంద్రంలో ఉంచబడ్డాయని తెలిపారు. అంతేకాక, నేషనల్ స్పోర్ట్స్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయడం ద్వారా వివాదాలను ప్రపంచ ప్రసిద్ధ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ తరహాలో వేగంగా మరియు న్యాయంగా పరిష్కరించే అవకాశం ఉంటుందని చెప్పారు. పాలక మండళ్లలో వయస్సు పరిమితి 25 నుండి 70 సంవత్సరాల మధ్య ఉండడం వల్ల యువశక్తి మరియు అనుభవానికి సమతుల్యత వస్తుందని, ఎన్నికలను పరిశుభ్రంగా నిర్వహించేందుకు నేషనల్ ప్యానెల్ ఆఫ్ ఎలెక్టర్ ఆఫీసర్స్ వ్యవస్థ మంచి ఫలితాలు ఇస్తుందని పేర్కొన్నారు.

బిల్లులోని క్లాజ్ 30 ప్రకారం అంతర్జాతీయ ఉత్తమ పద్ధతులను కేంద్ర ప్రభుత్వం స్వీకరించే అధికారం ఉందని, ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రోడ్‌మ్యాప్‌తో అనుసంధానమై జాతీయ ఈవెంట్ల నిర్వహణ, గ్రామీణ సదుపాయాల అభివృద్ధి, ఆటగాళ్ల శిక్షణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు డేటా అనలిటిక్స్ వినియోగానికి దోహదం చేస్తుందని తెలిపారు. తన మాతృసంస్థ బీసీసీఐ క్రీడా పాలన, నిర్వహణలో అత్యుత్తమ మోడల్‌గా నిలిచిందని, 2019 నుండి ప్రొఫెషనలిజం మరియు గ్లోబల్ గౌరవంలో గణనీయమైన వృద్ధి సాధించిందని చెప్పారు. 2028లో క్రికెట్ మళ్లీ ఒలింపిక్స్‌లో ప్రవేశించనుండగా, 2036 సమ్మర్ ఒలింపిక్స్‌ను భారత్ ఆతిథ్యం ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్న ఈ సందర్భంలో, ఈ బిల్లు భారత క్రీడా పాలనను ప్రపంచ వేదికకు సిద్ధం చేస్తుందని పేర్కొన్నారు. ముగింపులో, బిల్లును తీసుకువచ్చిన క్రీడాశాఖ మంత్రి మాన్సుఖ్ మాండవియాకి ధన్యవాదాలు తెలుపుతూ, ప్రధాని నరేంద్ర మోదీశక్తివంతమైన నాయకత్వంలో భారత క్రీడలు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

అదే రోజు రాజ్యసభలో ఎంపీ సానా సతీష్ బాబు అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ రాష్ట్ర మంత్రి ప్రతాప్‌రావు జాధవ్ తెలిపారు అని ప్రధాని ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పిఎం-ఎబిహెచ్ఐఎం) కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇప్పటివరకు రూ.1,271.80 కోట్లు ఆమోదించబడ్డాయి. ఈ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 1,786 సబ్‌సెంటర్లు (హెల్త్ & వెల్నెస్ సెంటర్స్), 45 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 26 పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లు, 24 క్రిటికల్ కేర్ బ్లాక్‌లు నిర్మాణం లేదా అప్‌గ్రేడ్ చేయబడతాయి.

**కాకినాడ జిల్లా ప్రత్యేక ప్రాజెక్టులు :** 2 పట్టణ ఆరోగ్య కేంద్రాలు ఏరియా హాస్పిటల్, తునిలో ఒక పబ్లిక్ హెల్త్ ల్యాబ్ రంగరాయ మెడికల్ కాలేజీలో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ 2024-25లో మాత్రమే కేంద్రం రూ.39.07 కోట్లు విడుదల చేయగా, ఖర్చు రూ.65.16 కోట్లకు చేరింది. ఇది పూర్వ నిధులు మరియు రాష్ట్ర వాటాను సమర్థవంతంగా వినియోగించినట్లు సూచిస్తోందని మంత్రి తెలిపారు అని, ఈ ప్రాజెక్టులు పూర్తవుతే, కాకినాడతో సహ రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక మరియు అత్యవసర వైద్య సదుపాయాలు గణనీయంగా మెరుగుపడతాయని సానా సతీష్ బాబు తెలిపారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో గ్రంథ పాలకుల దినోత్సవం

**- మనోవికాసానికి పుస్తక పఠనమే ఆధారం**

**- డాక్టర్ నాయుడు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో గ్రంథ పాలకుల దినోత్సవం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో గ్రంథ పాలకుల దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ నాయుడు ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ ఆధునిక గ్రంథాలయానికి రూపకల్పన చేసిన ఎస్ ఆర్ రంగనాథన్ గారి జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఆగస్టు 12న గ్రంథ పాలకుల దినోత్సవం జరుపుకుంటారని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో గ్రంథాలయాల స్థాపనకు, గ్రంథాలయ ఉద్యమాల ప్రచారంలో రంగనాథన్ గారు చేసిన కృషి ఎనలేనిదని తెలిపారు. 'ఫైవ్ లాస్ ఆఫ్ లైబ్రరీ సైన్స్' అనే పుస్తకాన్ని రచించి, 1933లో ఇండియన్ లైబ్రరీ అసోసియేషన్ స్థాపనకు కృషి చేశారని తెలియజేశారు. విద్యార్థులు పుస్తక పఠనం మెరుగుపరుచుకోవాలని అన్నారు. మనోవికాసానికి పుస్తక పఠనమే ఆధారమని తెలిపారు. చీఫ్ లైబ్రేరియన్ డాక్టర్ ఎస్ వి ఆర్ ప్రభాకర్ మాట్లాడుతూ ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరి చేతిలో మొబైల్ రూపంలో ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులో ఉన్నప్పటికీ పుస్తకాల అధ్యయనం ద్వారా లభించే జ్ఞానం ఎంతో విలువైనదని తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో అధ్యాపకులకు, విద్యార్థులకు సంబంధిత పుస్తకాలతో పాటు, ఇ బుక్స్, ఇ-జర్నల్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు గ్రంథాలయ నిర్వాహకులుగా సేవలందిస్తున్న గ్రంథ పాలకులను సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రంథాలయ విభాగ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇంచార్జ్ ఎన్ మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి టి తేజేశ్వరరావు, లైబ్రేరియన్స్ జి నెరెళ్ల రెడ్డి , కె సూర్యనారాయణ, పి పోలారావు, వి సుజాత, విజయలక్ష్మి, సత్యనారాయణ, వెంకన్న మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవితంలో మిమ్మల్ని తీర్చిదిద్దేది మీ ఆలోచనలు మాత్రమే, మీ లక్ష్య సాధన కోసం ప్రయత్నించండి

**- డా.అద్దాల**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన ఆదిత్య డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యువజన దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించి "యువత మాదకద్రవ్యాలు" అనే అంశం పైన వకృత్వ పోటీలు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేసారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అద్దాల మాట్లాడుతూ" అంతర్జాతీయ యువజన దినోత్సవం 2000 సంవత్సరంలో ప్రారంభమైందని అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచ దేశాలలో, యువత మార్పుకు కీలక చోదకులుగా ఎదుగుతున్నారని, అంతర్జాతీయ సవాళ్లను పరిష్కరించడానికి సాంకేతికత మరియు వ్యూహాత్మక భాగస్వామ్యాల శక్తిని ఉపయోగించుకుంటున్నారని, ఈ సంవత్సరం అంతర్జాతీయ యువజన దినోత్సవం 2025 థీమ్, " సాంకేతికత మరియు భాగస్వామ్యాల ద్వారా యువత బహుపాక్షిక సహకారాన్ని అభివృద్ధి చేయడం " అని తెలిపారు. యువత తమ శక్తి ని దేశాభి వృద్ధికి ఉపయోగించాలని, చెడు సావాసాలతో మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దని కోరారు. ఆదిత్య విద్యాసంస్థల అకడెమిక్ డైరెక్టర్ డా బి ఇ వి ఎల్ ఎన్ నాయుడు మాట్లాడుతూ" డిజిటల్ సాధనాలను ఉపయోగించుకోవడం ద్వారా మరియు విభిన్న రంగాల సహకారాలను పెంపొందించడం ద్వారా, యువత తమ స్వరాలను విస్తృతం చేయడమే కాకుండా దేశాలు, సంస్కృతులు మరియు సంస్థలలో సమగ్రమైన, ప్రభావవంతమైన సంభాషణను కూడా సులభతరం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఎ సభ్యులు, ఆదిత్య కళాశాలజాతీయ సేవాసంస్థఆఫీసర్‌తేజేశ్వరరావుకళ్యాణ్ పాల్గొన్నారు.

# రామచంద్రపురంలో ఎన్టీఆర్ కాంస్య విగ్రహావిష్కరణ





**– ఆవిష్కరించిన సినీనటులు నారా రోహిత్, రాష్ట్ర మంత్రి సుభాష్**

**– సంక్షేమ పథకాలకు ఆద్యుడు నందమూరి తారకరామారావు**

**– సినీ నటుడు నారా రోహిత్, మంత్రి సుభాష్**

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** తెలుగు ప్రజల గుండెచప్పుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని ప్రముఖ సినీ నటులు, యువ నాయకులు నారా రోహిత్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌లు మంగళవారం ఆవిష్కరించారు. రామచంద్రపురం బైపాస్ రోడ్డు సెంటర్లో పసలపూడి వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం గారు సుమారు తొమ్మిది లక్షలు వెచ్చించి ఈ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆవిష్కరణ అనంతరం నారా రోహిత్ పార్టీ నాయకుల నుద్దేశించి మాట్లాడుతూ తెలుగు ప్రజల కీర్తిని ప్రపంచ నలు దిశలా వ్యాపింపజేసిన నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహం ఆవిష్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పరిపాలనలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే రాష్ట్రంలో కూటమి పాలన సాగుతుందని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను అమలు చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు మంచి పరిపాలన అందిస్తున్నారన్నారు. రామచంద్రపురంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీను స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తెచ్చి రికార్డు సృష్టించిన మహానేతగా అభివర్ణించారు. తెలుగు ప్రజల ఆరాధ్య నటుడిగా, అన్ని రకాల పాత్రలు పోషించిన మహానటుడుగా కీర్తింపబడ్డారన్నారు. కిలో రెండు రూపాయలు పథకం, పేదలకు పింఛన్ వంటి పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర పాలనలో అనేక సంస్కరణలు ప్రవేశ పెట్టి తెలుగు జాతి ఖ్యాతిని చాటి చెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని, ఆయన చేసిన సేవలు చిరకాలం నిలిచిపోతాయన్నారు.

ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, గంధం పల్లంరాజు, కూటమి పార్టీ నాయకులు, మహిళా నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అనంతరం నారా రోహిత్ ను, మంత్రి సుభాష్‌ను, శిల్పి వడయార్‌ను కూటమి నాయకులు సత్యం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

# కానూరు పీహెచ్సీ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం

**–తొలి రోజు 4246 మందికి మాత్రలు వేసాం డాక్టర్ పి.తేజశ్రీ**



**పెరవలి, మేజర్ న్యూస్ :** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అన్నీ గ్రామాలలో అంగన్వాడీ, స్కూల్స్, కాలేజీలు నందు ఆల్బెండజోలు మాత్రలు మింగించటం జరిగింది. అంగన్వాడీ పిల్లలకు 1-2 సంవత్సరాల వారికి సగం మాత్రను పొడుం చేసి నీటిలో కలిపి త్రాగించటం జరిగింది మరియు 3-5 సంవత్సరాల పిల్లలకు 400 ఎంజి మాత్రను నమిలి మింగేలా మరియు 7-19 సంవత్సరాల వారికి మొత్తం 4372 మందికి మొదటి రోజైన ఈరోజు 4246 మంది పిల్లలకు వేశామని డాక్టర్ పి తేజశ్రీ మేజర్ న్యూస్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కానూరు జెడ్పిహెచ్ స్కూల్ నందు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎంపీపీ కార్చెర్ల సీతారామ ప్రసాద్ మరియు కానూరు సర్పంచ్ భావన మధు పూర్ణ చందు, బీర సత్యవేణి రాజు మరియు కానూరు పిహెచ్ సి వైద్యులు డాక్టర్ పి. తేజశ్రీ సిబ్బంది సిహెచ్ ఓ.కే. జయమణి సూపెర్వైజర్ కే.వి.నాగేశ్వరరావు మరియు ప్రధానోపాధ్యాయులు టీ. యస్. దమయంతి కానూరు 1 వైద్య సిబ్బంది ఏయన్ యమ్ టీ. రాజేశ్వరి, ఎం ఎల్హెచ్పి లుధియారాణి, ఎంపి హెచ్ ఎ జి దుర్గాప్రసాద్ మరియు ఆశాలు పాల్గొన్నారు.

# ప్రతీఒక్కరూ క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలి

**– డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)**







**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రతీఒక్కరూ క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని అలాగే ఏ ఆటలో అయినా గెలుపు, ఓటములు సహజమని, గెలిచినవారికన్నా ఓడినవార్కి ఇంకా ఎక్కువ బాధ్యత పెరుగుతుందని, ఆ బాధ్యతతో ఎన్నో విజయాలు సాధించడానికి అవకాశం ఉంటుందని, డిసిసిబి ఛైర్మన్ మరియు కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. పెద్దాపురం పట్టణంలో శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాల నందు సిబిఎస్ఇ క్లస్టర్ జఱఱ బాస్కెట్‌బాల్ పోటీలు ఈ నెల 9 నుండి 12వ తేది వరకు నాలుగు రోజుల పాటు జరిగిన క్లస్టర్ జఱఱ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ 2025 పోటీలు మంగళవారం ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసిబి ఛైర్మన్ మరియు కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు) పాల్గొని మాట్లాడుతూ క్లస్టర్ స్థాయి పోటీలు పెద్దాపురంలో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని, ఇలాంటి క్రీడలు నేర్పించడానికి, నిర్వహించడానికి శ్రీప్రకాష్ పాఠశాలలు ఎప్పుడు ముందు ఉండడం ఎంతో అభినందనీయమని ఆయన తెలిపారు. సిబిఎస్ఇ క్లస్టర్ జఱఱ బాస్కెట్ బాల్ ఛాంపియన్‌షిప్ 2025 ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు బాస్కెట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెక్రటరీ బి.చక్రవర్తి మాట్లాడుతూ ఆరు రోజుల పాటు జరగవలసిన ఈ పోటీలు నాలుగు రోజులలో శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాల యాజమాన్యం సమర్ధవంతంగా నిర్వహించారని, క్రీడాకారులకు కావలసిన వసతి, భోజన ఏర్పాట్లు చాలా బాగా ఏర్పాటు చేయడం పట్ల శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాల డైరెక్టర్ సిహెచ్.విజయప్రకాష్‌కి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే క్రీడాకారులు ఎటువంటి సమస్యలు వచ్చినా, దానిని అధిరోహించే నైపుణ్యం క్రీడల వల్ల జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాల డైరెక్టర్ సిహెచ్.విజయప్రకాష్ మాట్లాడుతూ 1500 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ బాస్కెట్‌బాల్ పోటీలు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని, ప్రతీ క్రీడాకారుడు ఒక స్థాయిలో వారి క్రీడలను నిలుపుదల చేస్తున్నారని, అలాగాకుండా ఎంచుకున్న క్రీడను క్రమం తప్పకుండా ఆడడం వల్ల చాలా ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉంటారని తెలుపుతూ ఆటలలో గెలుపు, ఓటములు సహజమైనప్పటికి ఓడినవారు వారి తప్పులు తెలుసుకుని మరింత ప్రాక్టిస్ చేసి రాణించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లిపాకలో ఘనంగా "అన్నదాత సుఖీభవ" రైతుల ట్రాక్టర్ల ర్యాలీ



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ ఆదేశాల మేరకు మంగళవారం నెల్లిపాకలో రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం రైతులకు ఒక వరం లాగ సూపర్ సిక్స్ లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం కింద సంవత్సరానికి 20వేల రూపాయలు ఇస్తామని కూటమి ప్రభుత్వం చెప్పడం జరిగింది.అందులో భాగంగా మొదటి విడతగా 7000 రూపాయలను మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి రైతు ఖాతాలో జమ చేయడం జరిగింది. ఎటపాక మండల రైతులు నెల్లిపాకలో 100 ట్రాక్టర్లతో ఘనంగా ర్యాలీ నిర్వహించి కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు రమేష్ బాబు సీనియర్ నాయకులు పాటి చలపతిరావు, జిల్లా నాయకుడు కిలారి వెంకటేశ్వరరావు,సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్, క్లస్టర్ ఇంచార్జ్ వల్లభనేని చందు మాట్లాడుతూ సూపర్ సిక్స్‌లో హామీల్లో భాగంగా ప్రతి రైతు ఖాతాలో రూ.20,000 వేయడం జరుగుతుందని అందులో భాగంగా మొదటి విడుత కింద 7 వేల రూపాయలు ప్రతి రైతు ఖాతాలో వేయడం జరిగిందని అలాగే గత ప్రభుత్వంలో రైతుల పాస్‌బుక్‌ల మీద మాజీ ముఖ్యమంత్రి జగన్ ఫోటో ముద్రించి ఇవ్వడం జరిగింది అని, కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజముద్రతో పాస్ బుక్ ముద్రించి ఆగస్టు 15 నుండి విడుతలవారీగా రాష్ట్రంలోని 20 లక్షల మంది రైతులకు అందజేయడం జరుగుతుందని తెలిపినారు. అలాగే రైతులకు సబ్సిడీ మీద ఎరువులు విత్తనాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపినారు. అలాగే ఆగస్టు 15వ తారీకు నుండి స్త్రీ శక్తి పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కానూరు బుల్లయ్య, జిల్లా తెలుగు యువత నాయకులు నలజాల శ్రీకాంత్, తెలుగు యువత నాయకులు పాటి సంపత్, ఐటీడీపీ క్లస్టర్ ఇంచార్జ బాచినేని శ్రీకాంత్, దండముడి రాంబాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్డి రామకృష్ణ, సెక్రటరీ గొండేలా నరేష్, బూత్ ఇంచార్జ్‌లు ఏలూరి టాగూర్, మాగంటి సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య యూనివర్సిటీలో గ్రంథపాలకుల దినోత్సవ వేడుకలు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ గ్రంథాలయం విభాగం ఆధ్వర్యంలో ఆగస్టు 12వ తేదీన అంతర్జాతీయ యువజన దినోత్సవం మరియు గ్రంథపాలకుల దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాసరెడ్డి తొలుత గ్రంథాలయ పితామహుడు, ఆధునిక గ్రంథాలయ రూపకర్త శ్రీ.ఎస్.ఆర్. రంగనాథ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రంగనాథ్ సేవలను కొనియాడారు. గ్రంథాలయాల యొక్క ఆవశ్యకత గురించి వివరించారు. ఈ సంధర్భంగా విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన, చిత్రలేఖనం, ప్యానల్ డిస్కషన్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికీ ధ్రువపత్రాలను, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్. ప్రో. ఎం,బి,శ్రీనివాస్, వైస్ ప్రో. వైస్ ఛాన్సలర్స్ డా. ఎస్. రమాశ్రీ, డా. ఆదిరెడ్డి రమేష్, రిజిస్ట్రార్ డా. జి. సురేష్, డీన్. ప్రో. వి. సత్యనారాయణ, వివిధ విభాగాల డీన్ లు, గ్రంథాలయ విభాగాధిపతి కె. అశోక్ కుమార్ మరియు గ్రంథాలయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదివాసి పోరాటాలను వక్రీకరిస్తున్న బిజెపి నాయకుడు వెంకయ్య



**కూనవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరంలో ఆదివాసి గిరిజన సంఘం పాయం సీతారామయ్య అధ్యక్షతన జరిగింది తెల్లం తమ్మయ్య మాట్లాడుతూ గత నెలలు జూన్ 23వ తేదీన కూనవరం మండలం ఎమ్మార్వో గారికి ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇస్తూ భూమి ప్యాకేజీ తీసుకున్న భూములు స్థానికంగా లేనటువంటి భూస్వాములు భూములను భూమిలేని ఆదివాసి గిరిజనులకు పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేంతవరకు వ్యవసాయం చేసే అవకాశం ఇవ్వాలని స్థానిక రెవెన్యూ అధికారికి చెప్పటం జరిగింది. కానీ కొంతమంది ఆదివాసి గిరిజన బిజెపి నాయకులు లక్ష పదివేలు తీసుకున్న గిరిజనేతరుల భూములను సిపిఎం పార్టీ వారు జెండాలు పాతుతారని వక్రీకరిస్తూ పత్రిక ప్రకటనలు చేస్తున్నారు ఇలాంటి గందరగోల ప్రకటనలు చేసే వారిని గిరిజనేతర రైతులు నమ్మవద్దని పత్రిక ముఖంగా తెలియజేస్తున్నాం కానీ భూమి ప్యాకేజీ తీసుకున్న గ్రామాలకు ఇంతవరకు భూమికి భూమి ఇప్పించలేకపోయారు/భూమి ప్యాకేజీ నోచుకోని గిరిజన గ్రామాలు చాలా ఉన్నాయి మీకు అంతటి చిత్తశుద్ధి ఉంటే ఈ గ్రామాలకి భూమి ప్యాకేజీ మరియు భూమికి భూమి ఇప్పించాలి అంతేకాకుండా పిఎం కిషన్ అన్నదాత సుఖీభవ వందలాది గిరిజనులకి ముంపు పేరుతో అనర్హుల గా మిగిలిపోయారు మీకే గనుక చిత్తశుద్ధి ఉంటే గిరిజన, గిరిజనేతర రైతులకు ఇప్పించాలని కోరుతున్నాం. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం మొదలుపెట్టిన నాటి నుండి ఇప్పటివరకు ఎప్పటిదాకైనా నిరోసితుల పక్షాన నిలబడి పార్టీ ఏదైనా ఉంది అంటే సిపిఎం పార్టీ తప్ప మరేది లేదు నిలబడలేదు అని మీరు గుర్తు చేసుకోవాలి అంతేకాకుండా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ శ్రీనివాస రావు ముంపు మండలాల్లో పోలవరం పోరు కేక పేరుతో ముంపు మండలాల మొత్తం పాదయాత్ర చేస్తూ విజయవాడ దాకా చేసినటువంటి వారి మీద విమర్శ చేయడం మీ అర్హత ఏంటో మీరే అర్థం చేసుకోవాలి.

అనునిత్యం ముంపు మండలాలలో పర్యటిస్తూ ఈ ప్రాంతంలో సమస్యలను తెలుసుకొని అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వల మీద పరిష్కారం అయ్యే విధంగా పోరాటం సాగిస్తున్నారు. అటువంటి వారి మీద విమర్శించటం అంటే సూర్యుడు మీద ఉమ్మేసినట్టే అని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు బాబు బౌరయ్య మడకం జ్యోతి మడకం పొద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# గేట్‌వే టు ఫార్మా ఎక్సలెన్స్ - ఆదిత్య పూర్వ విద్యార్థులు ఫార్మసీ విద్యార్థులకు ప్రేరణ



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీ, స్కూల్ ఆఫ్ ఫార్మసీ మరియు ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసి కళాశాలలో “గేట్‌వే టు ఫార్మా ఎక్సలెన్స్” పేరుతో ఫార్మసీ విద్యార్థులకు ఉజ్వలమైన, విజయవంతమైన భవిష్యత్ కోసం మార్గనిర్దేశం చేసే కెరీర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థులు భారతదేశంలోని ప్రముఖ ఫార్మసీ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్ అయిన ఇ ఎస్ ఫార్మా జి.పాట్,నైపర్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మరియు అంతర్జాతీయ ఫార్మసిస్ట్ పరీక్షలకు శిక్షణ సంస్థ.(అకడెమిక్ డైరెక్టర్)డా. జ్యోతి శ్రీ మరియు (మేనేజింగ్ డైరెక్టర్) ఉమా శంకర్ పాల్గొని, జి.పాట్ పరీక్షలో విజయం సాధించి ఉన్నత విద్య కోసం స్కాలర్‌షిప్‌లు పొందే మార్గాలు మరియు వ్యూహాల గురించి విద్యార్థులకు వివరించారు.(అకడెమిక్ మెంటార్) టి.వి.ఆర్. ఉపేంద్ర విద్యార్థులు నైపర్, ఆదిత్య యూనివర్సిటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థలను ఎంచుకోవడం ద్వారా తమ భవిష్యత్ కెరీర్‌కు బలమైన పునాదిని ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు. అలాగే, ఫార్మసీ రంగంలో ఉన్న పరిశోధన, పరిశ్రమలో అవకాశాలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఉద్యోగావకాశాలు గురించి విద్యార్థులకు పరిచయం చేశారు.

ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.రవి శంకర్, ఆదిత్య యూనివర్సిటీ డీన్, స్కూల్ ఆఫ్ ఫార్మసీ, డా డి.సతీష్‌కుమార్, పూర్వ విద్యార్థుల అనుభవాలు, సూచనలు విద్యార్థులకు విద్యా మరియు వృత్తిపరమైన విశిష్టత సాధించేందుకు ప్రేరణ కలిగిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవి (కెరీర్ డెవలప్మెంట్ సెల్), పి.వి.ఎస్.ఎస్. దీపిక (అలమ్నై సెల్), డా. ఎస్. నాగేశ్వరరావుతో పాటు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి రోటరీ గోల్డ్ కృషి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యాభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను చేపడుతున్నామని క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ అన్నారు. రోటరీ గోల్డ్ హ్యాపీ స్కూల్స్ ప్రాజెక్టులో భాగంగా స్థానిక కె.వి.ఆర్.పి పాఠశాలలో పుస్తకాలు మరియు మంచినీటి సదుపాయంతో పాటు మ్యాక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ద్వారంపూడి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి కర్రి వీర్ రెడ్డి (చినబాబు) లాంఛనంగా ప్రారంభించారు. చిన్నబాబు మాట్లాడుతూ విద్యార్థినీవిద్యార్థులకు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ట్రస్ట్ తరపున నోట్ బుక్స్ పంపిణీ చేస్తుంటామని చెప్పారు. విద్య మరియు సేవా రంగాలలో రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని, అందుకే వారు నిర్వహిస్తున్న హ్యాపీ స్కూల్ ప్రాజెక్టులో భాగంగా ఈరోజు కె.వి.ఆర్.పి. పాఠశాలలో సుమారు 300 మంది విద్యార్థులకు సుమారు 30 వేల రూపాయలు విలువచేసే నోటు పుస్తకాలను అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రాజెక్ట్ చైర్మన్ నల్లమిల్లి మాచారెడ్డి స్పాన్సర్ చేసిన వాటర్ స్టీల్ డ్రమ్స్ ప్రాజెక్టు ప్రారంభిస్తూ పిల్లలందరికీ సురక్షితమైన మంచినీటిని అందించాలని ఆశయంతో సుమారు పదివేల రూపాయలు విలువచేసే పరికరాలను అందచేయడం జరిగిందన్నారు. అదే విధంగా పిల్లలందరికీ స్నాక్స్ కూడా అందించామని చెప్పారు. హ్యాపీ స్కూల్స్ ప్రాజెక్ట్ చైర్మన్ ఎస్ చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ ద్వారంపూడి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నోటు పుస్తకాలను నల్లమిల్లి మాచిరెడ్డి సహకారంతో స్టీల్ డ్రమ్ములు మరియు స్నాక్స్‌ను పిల్లలకు అందించడం జరిగిందని వారికి ధన్యవాదాలు తెలుపుకున్నారు. క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ ఆధ్వర్యంలో కర్రి చినబాబు మరియు నల్లమిల్లి మాచారెడ్డి లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ పూర్వ అధ్యక్షులు నరహరి శెట్టి రవికృష్ణ, రోటరీ వృద్ధాశ్రమ కమిటీ కార్యదర్శి నేతి నాగేశ్వరరావు, క్లబ్ కోశాధికారి ఉదయ్ చక్రవర్తితో పాటు పలువురు పాల్గొన్నారు.

## సూర్య ఎఫెక్ట్.. వార్తకు స్పందించిన అధికారులు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** నేటి దినపత్రిక “సూర్య”పత్రికలో వైద్యం అందించండి సారూ.. వైద్యం అందక పడి కాపులు కాస్తున్న పేషెంట్లు .. పేషెంట్లకు శాపంగా మారిన ఆన్లైన్ విధానం... అన్న వార్తకు విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. మంగళవారం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు చేరుకుని సమస్యపై కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిండెంట్ ప్రణీత్ వివరణ కోరగా విద్యుత్ సమస్యతో పూర్తి స్థాయిలో రోగులకు వైద్య సేవలు అందించలేక ఇబ్బందులు పడుతున్నామని విద్యుత్ శాఖ అధికారులకు ఆయన తెలిపారు. వెంటనే సమస్యను పరిశీలించి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు విద్యుత్ సమస్య లేకుండా చేశారు. విద్యుత్ శాఖ , ఎలక్ట్రికల్ ఏఈ, లైన్ ఇన్స్పెక్టర్, స్థానిక లైన్ మాన్ విద్యుత్ శాఖ సిబ్బంది ఉన్నారు.

## పెరవలి పిహెచ్సి ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

**– 97% మందికి అందించాం డాక్టర్ రాజనాల ప్రసాద్**



**పెరవలి, మేజర్ న్యూస్ :** జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమము సందర్భంగా ఆగస్టు 12వ తేదీ మంగళవారం పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పెరవలి మండలంలోని పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అన్ని గవర్నమెంట్ మరియు ప్రైవేట్ స్కూల్స్ ,అంగన్వాడీ స్కూలు, స్కూలుకు వెళ్ళని పిల్లలు, కాలేజీల్లో పిల్లలు మొత్తం పిల్లలకు, ప్రభుత్వము వారు ఉచితంగా అందించిన ఆల్బెండజోల్ 400ఎంజి మాత్రలు, క్షేత్రస్థాయిలో ఆరోగ్య సిబ్బందిచే మధ్యాహ్న భోజనం సమయ అనంతరం ఈరోజు హాజరైన 4858 విద్యార్థులకు స్కూలు ఉపాధ్యాయుల సహకారంతో 97% మింగించడం జరిగినది.మిగిలిన పిల్లలకు కూడా ఈనెల 20 న మాప్ అప్ డే రోజు కవర్ చేసి 100% పిల్లలకు మాత్రలు ముగించే చర్యలు తీసుకుంటామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజనాల ప్రసాద్ తెలియజేశారు. పెరవలి హై స్కూల్ నందు పెరవలి మండల పరిషత్ అధ్యక్షులు కార్చెర్ల సీతారాం ప్రసాద్, పెరవలి గ్రామ సర్పంచ్ గంగోలు సీతమ్మ జోసెఫ్ చేతులమీదుగా విద్యార్థులకు ఈ మాత్రలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజనాల ప్రసాదు,హెల్త్ సూపర్వైజర్ ఉంగట రాజేష్ బాబు మరియు ఆరోగ్య సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో ఎస్.ఆర్.రంగనాధన్ జయంతి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ప్రథమ శ్రేణి శాఖా గ్రంధాలయంలో గ్రంధ పాలకుల దినోత్సవం పురస్కరించుకుని గ్రంధాలయాధికారి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో గ్రంధ పాఠకులు, గ్రంధాలయ శాస్త్ర పితామహులు పద్మశ్రీ డా.ఎస్.ఆర్.రంగనాధన్ 133వ జయంతి మంగళవారం నిర్వహించారు. దీనికి ముందుగా గ్రంధాలయాధికారి డా.ఎస్.ఆర్.రంగనాధన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సిబ్బంది, పాఠకులు చిరంజీవి, కె.దుర్గాప్రసాద్, జి.శివకృష్ణ, వి.సుదీర్, గ్రంధాలయ సిబ్బంది సింగం బుల్లియ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వ్యవసాయ ఆధునీకరణ యంత్రాలు అందిపుచ్చుకోవాలి

**- ఆధునిక యంత్రాలతో**
**వ్యవసాయం లాభసాటి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** వ్యవసాయాన్ని లాభసాటి చేయాలని దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 80% రాయితీతో రైతులకు డ్రోన్లు అందిస్తోంది ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ లో కిర్లంపూడి మండలం వీరవరం, తామరాడ గ్రామాలకు చెందిన శ్రీ సత్య ఆగ్రో సి హెచ్ సి గ్రూప్, ముద్దు కృష్ణ డ్రోన్ సి హెచ్ సి రైతు గ్రూపులకు రెండు డ్రోన్ లు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏపీలో వ్యవసాయ పెట్టుబడులను తగ్గించడానికి సకాలంలో పురుగు మందులు మరియు సూక్ష్మ ఎరువులను పంటలకు అందించడానికి వ్యవసాయ డ్రోన్ పరికరాలను వినియోగించేలా సబ్సిడీపై వాటిని ప్రభుత్వం సరఫరా చేస్తుందనివాటితో అన్నదాతలు ఎరువులు, పురుగుమందులు పిచికారీ చేసేలా చర్యలు తీసుకుంటోంది. సాగుకు సాంకేతికతను జోడిస్తే ఖర్చులు ఆదా అవుతాయని, సేద్యం లాభసాటిగా మారుతుందని ఈ ఏడాది ప్రభుత్వం జిల్లాల వారీగా పరిమితంగా రైతు గ్రూపులకు డ్రోన్లు అందిస్తుందని అందులో భాగంగా ఈరోజు వీరవరం, తామరాడ గ్రామాలకు చెందిన ముద్దుకృష్ణ డ్రోన్ సిహెచ్ శ్రీ గ్రూప్, శ్రీ సత్య ఆగ్రో సిహెచ్ సి రైతు గ్రూపులకు అందించామని అన్నదాతలను ప్రోత్సహించ డానికి రాష్ట్రానికి 875 యూనిట్లు మంజూరు చేసింది. ఐదుగురు రైతుల గ్రూపును లబ్ధిదారులుగా గుర్తించింది. జిల్లాల వారీగా ఎంపిక పూర్తి చేసి వ్యవసాయ శాఖతో వారికి శిక్షణ ఇప్పించింది. ఈ డ్రోన్లు అందిస్తున్నామని రూ.8 లక్షల రాయితీతో : ఒక్కో యూనిట్ ధర రూ.9.80 లక్షలు. ఇందులో రైతుల వాటా రూ.1.80 లక్షలు. మిగిలిన రూ.8 లక్షలు ప్రభుత్వమే భరిస్తుంది. రైతుల వాటాను బ్యాంకుల ద్వారా రుణమిప్పించి డ్రోన్ కంపెనీలకు చెల్లించేలా చర్యలు తీసుకుంది. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ సందర్భంగా కిర్లంపూడి మండల వ్యవసాయ అధికారి ణి నాగం సుధా మాధురి మాట్లాడుతూ కిర్లంపూడి మండలంలో ఇప్పటికే 3 డ్రోన్లు అందించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్, ఎంపీపీ తోట రవి, మండల టిడిపి అధ్యక్షులు, వీరం రెడ్డి కాశి బాబు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, అనుకుల శ్రీకాంత్, గుడాల రాంబాబు, ఏ ఈ ఓ సురేష్, వి ఏ ఏ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు ఆల్బండజోల్ మాత్రలు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి పీహెచ్ సివైద్యాధికారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నులుపురుగులు మందు ఆల్బడాజోల్ మాత్రలు వేయడం జరిగింది. మంగళవారం రాజవొమ్మంగి పీహెచ్ సి పరిధిలో లోని సింగంపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల, రాజవొమ్మంగి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, గురుకుల బాలికల కళాశాల, గురుకుల బాలికల పాఠశాల,బాలికల ఆశ్రమ పాఠశాల, బాలుర ఆశ్రమ పాఠశాల, తాళ్లపాలెం బాలుర పాఠశాల, రాజవొమ్మంగి జెడ్ పి హెచ్ స్కూల్ లొ, 6 సచివాలయం ల పరిధిలో స్కూల్స్, అంగన్వాడీ సెంటర్ లలో జాతీయ నులుపురుగుల నిర్మూలన కార్యక్రమం ద్వారా పిల్లలందరికి ఆల్బండాజోలు 400గ్రాముల మాత్రలు వేయటం జరిగిందని వైద్యాధికారి సుస్మా తెలిపారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఏ డి ఎం హెచ్ ఓ డాక్టర్ డేవిడ్ పిల్లలకు ఆల్బండాజోలు టాబ్లెట్స్ వేయుంచుట జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుష్మా,చి హెచ్ ఓ పద్మావతీ, హెచ్ విరామబాయ్, అప్పలనర్స, ఎం పి హెచ్ ఎస్ శ్రీధర్, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్ లు, ఆశా వర్కర్లు వున్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం -ఎంపీ తంగెళ్ల



**ఏలేశ్వరం, మేజర్న్యూస్ :** కోటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం దక్కుతుందని తంగెళ్ల ఉదయ్ శ్రీనివాసు అన్నారు. ఏలేశ్వరం మండలం లింగంపర్తి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడిగా జనసేన నాయకుడైన పెంటకోట మోహన్ ను ఎంపీ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక వేదిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారం మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశంలో వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారని ప్రపంచ దేశాలకు ఆహార ధాన్యాలు అందించిన ఘనత మనకే దక్కుతుందన్నారు. అలాంటి రైతులను ప్రోత్సహించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. పార్టీలో నిబద్ధతగా పనిచేసే వారికి సముచిత స్థానం దక్కుతుందని కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరిని గౌరవిస్తుంది అన్నారు. పిఎసిఎస్ అధ్యక్ష పదవి పెంటకోట మోహన్ కుదక్కడం దీనికి తారకానమన్నారు. రైతులకు ఆర్థిక పరిపుష్టి కల్పించేందుకు కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఆర్నెసలు కృషి చేస్తున్నారన్నారు. పార్లమెంటులో చర్చించి ఉజ్వల జల మిషన్ ను ప్రతి గ్రామానికి అందించేలా విజయం సాధించామన్నారు. లింగంపర్తి ప్రాథమిక పరపతి సంఘం లో 2000 సుమారున్న సంఘాలను మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా సూచించారు. గత ప్రభుత్వంలో శిధిలావస్థకు చేరుకున్న రోడ్లన్నీ పునర్జీవనం పొందే అన్నారు. సంక్షేమ ఓవైపు అభివృద్ధి మరోవైపు రెండు కళ్ళుగా పరిపాలన సాగిస్తున్న ప్రభుత్వాన్ని అభినందించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కోపరేటివ్ బ్యాంక్ సొసైటీ అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టిన తుమ్మల బాబుకు స్థానిక అధ్యక్షులను ప్రోత్సహించి రైతులకు మరింత మేలు జరిగేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

అలాగే ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిసిజిబి చైర్మన్ తుమ్మల బాబు మాట్లాడుతూ తమ నాయకుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో మరింత ఉత్సాహంగా పనిచేస్తున్నామని శక్తివంచన లేకుండా జిల్లాలో రైతులకు ప్రభుత్వం నుంచి అందించాల్సిన అన్ని సౌకర్యాలను కల్పిస్తామన్నారు.

లింగంపల్లి సొసైటీ నూతన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన పెంటకోట మోహన్ మాట్లాడుతూ తమ నాయకులు ఇచ్చిన అధ్యక్ష పదవిని బాధ్యతగా భావించి రైతులకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి పదం వైపు నడిపించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా, ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, నగర పంచాయతీ చైర్పర్సన్ అలముండ సత్యవతి చలమయ్య, జనసేన నాయకులు కత్తిపూడి బాబీ, కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తొలిత జ్యోతి ప్రజ్వలన చేసి నూతనంగా ఎంపికైన ప్రాథమిక పరపతి సంఘం సభ్యులను అధ్యక్షులను ప్రమాణ స్వీకారం చేయించారు.

## తీపర్రు శాఖా గ్రంథాలయంలో ఎస్ ఆర్ రంగనాథన్ జయంతి వేడుకలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** గ్రంథాలయ శాస్త్ర పితామహుడు శ్రీ ఎస్ ఆర్ రంగనాథన్ 133వ జయంతి కార్యక్రమం ఆగస్టు 12వ తేదీ మంగళవారం పెరవలి మండలం తీపర్రు శాఖ గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, గ్రంథ పాలకురాలు శ్రీమతి సిహెచ్ వెంకట జయలక్ష్మి పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఎస్సార్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగినది. గ్రంథ పాలకురాలు జయలక్ష్మి మాట్లాడుతూ ఎస్సార్ రంగనాథన్ గ్రంథాలయ ఉద్యమ ప్రముఖులలో ఒకరు అన్నారు. ఈయన పుట్టినరోజును జాతీయ గ్రంథాలయ దినోత్సవం గా జరుపుకుంటున్నారు అన్నారు. ఈయన ఒక భారతీయ లైబ్రేరియన్ మరియు గణిత శాస్త్రజ్ఞుడు. లైబ్రరీ సైన్స్ కు ఈయన చేసిన కృషికి గాను భారతదేశంలో లైబ్రరీ సైన్స్ పితామహుడుగా గుర్తింపు పొందారు అన్నారు. లైబ్రరీ సైన్స్ యొక్క"ఐదు సూత్రాలు "మరియు"కోలాన్ వర్గీకరణ" వ్యవస్థను రూపొందించడంలో ఆయన కృషి మరువలేనిది అన్నారు.


## సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు



**రాజమహేంద్రవరం, మేజర్న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారిని అమరావతిలో మర్యాద పూర్వకంగా కలిసి, తూర్పు గోదావరి జిల్లాలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరిగిందనీ శాసన మండలి సభ్యులు సోము వీర్రాజుఒకప్రకటనలో తెలియ చేసారు. ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లాలో నీటి పారుదల సదుపాయాల మెరుగుదల, జాతీయ రహదారుల విస్తరణ, పర్యాటక రంగ అభివృద్ధి , గృహ నిర్మాణం , పోలవరం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల అభివృద్ధి, అలాగే గండి పోచమ్మ తల్లి ఆలయ అభివృద్ధి వంటి అంశాలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందనీ తెలిపారు. సమావేశం అనంతరం ఎమ్మెల్సీ సోము వీర్రాజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు గండిపోచమ్మ తల్లిచిత్రపటాన్ని అందజేశారు.

## మార్కెట్ కమిటీలలో డిజిటల్ విధానం అమలుపై సమీక్ష

**- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :**మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మార్కెటింగ్ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని 6 వ్యవసాయ మార్కెట్ కమిటీల కార్యదర్శులతో సమీక్ష జరిపి, ఇకపై మార్కెట్ కమిటీ చెక్పోస్టుల్లో డిజిటల్ విధానాన్ని అమలు చేయాలని ఆదేశించడం జరిగిందనీ పేర్కొన్నారు. ప్రతి మార్కెట్ కమిటీలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని, చెక్పోస్టుల్లో పటిష్ట ఏర్పాట్లు చేసి, ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలించి ఖచ్చితమైన మార్కెట్ రుసుము వసూలు చేయాలన్నారు. ప్రభుత్వ ఆదాయం పెంచాలని సూచించారు. అలాగే, ప్రతి మార్కెట్ కమిటీ కార్యదర్శులు తమ పరిధిలో ఏ పంటలు, ఏ వ్యవసాయ ఉత్పత్తులు రవాణా అవుతున్నాయి, ఇతర రాష్ట్రాల నుండి లేదా ప్రాంతాల నుండి దిగుమతి అవుతున్న ఉత్ప త్తులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ మార్కెటింగ్ చెక్ పోస్టులా ఈ పోస్ ద్వారా పూర్తీ స్థాయిలో డిజిటల్ చెల్లింపులు విధానం అమలు చేయడం జరుగు తోందని పేర్కొన్నారు. వీటిని నూటికి నూరు శాతం అమలులో క్షేత్ర స్థాయి అధికారులు సిబ్బంది పనితీరు నిదర్శనంగా ఉండాలని స్పష్టం చేశారు.మార్కెటింగ్ ఏ డి ఎమ్ సునీల్ వినయ్, పాల్గొన్నారు.